అంధుల విద్యాభివృద్ధికి గ్రంథాలయ వ్యవస్థ కృషి



జ్ఞానజ్యోతి విభాగాన్ని ప్రారంభిస్తున్న రియాజ్, ఉపేందర్‌రెడ్డి, కదిరవన్, పద్మజ తదితరులు

చిక్కడపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అంధుల విద్యాభివృద్ధికి గ్రంథాలయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.రియాజ్ తెలిపారు. చిక్కడపల్లిలోని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థలో అంధుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన జ్ఞానజ్యోతి విభాగం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.రియాజ్, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కదిరవన్, దేవనార్ అంధుల పాఠశాల చైర్మన్ సాయిబాబాగౌడ్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ జ్ఞానజ్యోతి లాంటి విభాగాలు సమానత్వానికి మార్గం వేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు చంద్రకళ, అవినాష్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, రామ్మోహన్, కృష్ణారెడ్డి, మహేందర్, ప్రతిభారెడ్డి, మంజులవాణి, శ్రీకాంత్, మహేశ్వరి, దేవనార్ స్కూల్ ఇన్‌చార్జి రామకృష్ణ, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ముషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కాలుష్యరహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలని దిశా కమిటీ సభ్యుడు నందగిరి నర్సింహ సూచించారు. గురువారం బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ 11ఏళ్ల పాలనను పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నందగిరి నర్సింహ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీ దేశ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ మహేష్ కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ఆర్.విశ్వం, బిజ్జి కనకేష్ కుమార్, బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, బబ్లూ, శివ, నగర నాయకుల తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక డివిజన్ తులసీరాంనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేష్

అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే కాలేరు

గోల్నాక, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధే లక్ష్యంగా.... ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం గోల్నాక డివిజన్‌లోని తులసీరాంనగర్ (లంక)బస్తీలో ఎమ్మెల్యే పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీవాసులు చెప్పిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బి.నర్సింగ్‌రావుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి ట్రాఫిక్ పీఎస్ ఎస్ఐగా సుందర్‌రాజ్



ఆర్.సుందర్‌రాజ్

చిక్కడపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి ట్రాఫిక్ పీఎస్ ఎస్ఐగా ఆర్. సుందర్‌రాజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్లకుంట లా అండ్ ఆర్డర్ పీఎస్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఇటీవల ఎస్ఐగా ప్రమోషన్ కల్పించి చిక్కడపల్లి పీఎస్ ఎస్ఐగా బదిలీచేశారు. 1984లో కానిస్టేబుల్‌గా చేరిన సుందర్‌రాజ్ అంచలంచెలుగా ఎస్ఐ క్యాడర్‌కు ఎదిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కడపల్లి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్నిచర్యలు తీసుకుంటామన్నారు. కాగా ఇదే పీఎస్‌లో ఏఎస్ఐగా ఉన్న సాయికుమార్‌కు ఎస్ఐగా ప్రమోషన్ ఇచ్చి ఇక్కడే ఉంచారు. వారిని ఇన్‌స్పెక్టర్ వీరేశం, సిబ్బంది అభినందించారు.

బైక్‌పై 63 చలానాలు

చిక్కడపల్లి పీఎస్ పరిధిలో గురువారం హీరోహోండా సిటీ 100 వాహనంపై 63 చలానాలు ఉండగా పోలీసులు పట్టుకున్నారు. చలానాలకు సంబంధించి మొత్తం రూ.14 వేలు పెండింగ్‌లో ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ వీరేశం వివరించారు. కాగా వాహనానికి సంబంధించిన పేపర్లు లేకపోవడంతో దాన్ని ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం తీసుకున్నారు.

నేటి నుంచి ఆర్టీసీ టూర్ ప్యాకేజీలు

బర్కత్‌పుర, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆషాఢమాసం సందర్భంగా ఆర్టీసీ ఈనెల 27 నుంచి టూర్ ప్యాకేజీలు అందిస్తుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్టీసీకి చేయూతనందించాలని బర్కత్‌పుర ఆర్టీసీ డీఎం ఆర్. మంజుల కోరారు. గురువారం నింబోలిఅడ్డలో ఆర్టీసీ టూర్ ప్యాకేజీ బ్రోచర్‌ను కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవితో కలిసి ఆమె ఆవిష్కరించి, మాట్లాడారు. శ్రీరంగాపురం, సోమశిల ప్రాజెక్ట్, జోగులాంబ దేవాలయం, బీచ్‌పల్లి శ్రీహనుమాన్ ఆలయం, జూరాల ప్రాజెక్ట్‌కు డిపో నుంచి రెండు ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని తెలిపారు. చిలుకూరు దేవాలయం, అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయానికి కూడా ప్రత్యేక బస్సులను నడుపుతున్నామన్నారు. టూర్‌కు వెళ్లే వారు బర్కత్‌పుర డిపోలో సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెరమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

రైలు ప్రయాణికుడి సెల్‌ఫోన్, నగదు చోరీ

బర్కత్‌పుర, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికుడి సెల్‌ఫోన్, నగదును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లోని బికనూర్‌కు చెందిన వికాస్ సోని(35) కుటుంబ సభ్యులతో కలిసి బికనూర్ కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలులో నగరానికి వస్తున్నాడు. మహారాష్ట్రలోని ముత్‌కేడ్ రైల్వే స్టేషన్ వద్ద నడుముకు కట్టుకున్న పోచ్‌ను దొంగలు తస్కరించారు. దానిలో సెల్‌ఫోన్, రూ.27 వేల నగదు ఉంది. ఆ పోచ్‌ను దొంగలు బోగీలో బాత్రూమ్ వద్ద పడేసి వెళ్లిపోయారు. దానిలో ఉన్న సెల్‌ఫోన్, నగదు కనిపించలేదు. గురువారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

'నేడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ పాలన'

రాంనగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నాడు ఇందిరాగాంధీ హయాంలో అధికారిక ఎమర్జెన్సీ అమలు జరిగితే, నేడు దేశంలో మోదీ అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని వక్తలు అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీపుల్స్ లాయర్స్ (ఐఏపీఎల్) ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నాటి అప్రకటిత ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు-నేటి అప్రకటిత ఎమర్జెన్సీ పాలనకు 11 ఏళ్లు-ప్రశ్నించే వారికి ప్రతిరోజు ఎమర్జెన్సీయే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కర్ణన్ మురళి, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, ఐఏపీఎల్ సంఘం ఉపాధ్యక్షుడు వెంకన్న, సురేష్, విష్ణు, రవిచందర్, రఘునాథ్, రాహుల్, శ్వేత, రిజ్వాన, సాంబమూర్తి పాల్గొన్నారు.

ఎమర్జెన్సీతో ప్రజాస్వేచ్ఛను విస్మరించారు

నల్లకుంట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీతో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి, ప్రజా స్వేచ్ఛను విస్మరించారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ ఆరోపించారు. బీజేపీ గురువారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు పి.నాగరాజుచారి ఆధ్వర్యంలో భరత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో రాజ్యాంగాన్ని హత్య చేసిన రోజు (ఎమర్జెన్సీ డే) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సి.కృష్ణగౌడ్, ఇ.ఎస్.ధనుంజయ, జి.మల్లేష్, చుక్క జగన్, అచ్చిని రమేష్, నరేన్‌దత్తు, పి.గోవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్, ఏడెల్లి భాస్కర్, ఏడెల్లి రామ్, విజయశేఖర్, రాంరెడ్డి, రాఘవేంద్ర, కనకమహలక్ష్మి, సుజాత, సాయిరాంచారి, ముఖేష్‌గౌడ్, దుర్గ, భార్గవ్, అనిల్, బాలు పాల్గొన్నారు.



భోలక్‌పూర్ రంగానగర్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ, శ్రీనివాస్‌రావు తదితరులు



ముషీరాబాద్ రాంనగర్ సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏసీపీ రమేష్ కుమార్, రాంబాబు తదితరులు



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రాంబాబు తదితరులు

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషిచేయాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్
- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు, పోలీసులు ర్యాలీ

ముషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. యాంటీ డ్రగ్స్ డే ను పురస్కరించుకుని సొసైటీ ఫర్ రూరల్ డవలప్‌మెంట్ (ఎస్ఆర్‌డీ) సంస్థ ఆధ్వర్యంలో గురువారం భోలక్‌పూర్ డివిజన్‌లోని రంగానగర్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ... డ్రగ్స్ పట్ల యువత దూరంగా ఉండాలని సూచించారు. పోలీసులు నిఘా ఏర్పాటు చేసి డ్రగ్స్ అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుని డ్రగ్స్ రహిత ముషీరాబాద్‌గా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్అలీ, నాయకులు కృష్ణ, మహేష్, గోవింద్‌రాజ్ సునీల్, కల్యాణ్, సాయికుమార్, ఎల్లేష్, ఎస్ఆర్‌డి సంస్థ ప్రతినిధులు ఇందిరాభారతి, వెంకటేశ్వరి, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధులు మున్వర్‌చాంద్, ఆజీపాషా పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: ఏసీపీ

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ సూచించారు. యాంటీ డ్రగ్స్ డేను పురస్కరించుకుని గురువారం ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ముషీరాబాద్ డివిజన్‌లోని రాంనగర్ సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. క్రమశిక్షణతో ముందుకు సాగినప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంబాబు, ఎస్సై రాజేష్, డీఎస్ఐ చలపతిరెడ్డి, సెయింట్‌ఫ్రాన్సిస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు : డీసీపీ



ప్రసంగిస్తున్న తూర్పు మండలం డీసీపీ బాలస్వామి

బర్కత్‌పుర, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్‌కు బానిసై విద్యార్థులు, యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని తూర్పు మండలం డీసీపీ బాలస్వామి సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కాచిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మాదకద్రవ్యాలు, గంజాయిచాక్లెట్ రూపంలో అమ్ముతున్నారన్నారు. అమ్మే వారి సమాచారాన్ని 100, 112 నెంబర్లకు సమాచారం అందజేయాలని కోరారు. డ్రగ్స్ నిరోధించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. తూర్పు మండలం అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడిన వారు డబ్బుల కోసం దొంగతనంకు పాల్పడుతున్నారని అన్నారు. కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాను ఇంటర్ చదివానని ఈ కళాశాల క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించి తనను ఈ స్థాయిలో నిలబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ ఏసీపీ వై.హరీష్‌కుమార్, సీఐ తల్లోజు జ్యోత్స్న, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు వీరేశం, అధ్యాపకులు గీతబాయి, ప్రసాద్‌రావు, రామ్మోహన్, అనిల్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ బి.లక్ష్మయ్య, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

లంబాడీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం

- సేవాలాల్‌సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవనాయక్



లంబాడీల ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న సేవాలాల్‌సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవనాయక్

రాంనగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): లంబాడీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో లంబాడీలకు స్థానం కల్పించకుండా అన్యాయం చేసిందని సేవాలాల్‌సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవనాయక్ ఆరోపించారు. నలుగురు ఎస్టీ లంబాడీ ఎమ్మెల్యేలు ఉన్నారని వెంటనే వారిలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను లంబాడీల సంక్షేమానికి ఖర్చుచేయాలని, తండాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాహుల్‌గాంధీ ఎస్టీలకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు లంబాడీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముందుగా ఆర్టీసీ కళాభవన్ నుంచి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు లంబాడీలు ర్యాలీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన అధ్యక్షుడు బానోత్ కిషన్‌నాయక్, నాయకులు సైదానాయక్, హుస్సేన్‌నాయక్, బాలునాయక్, కల్యాణ్‌నాయక్, అజయ్, రమేష్ మహరాజ్, బూక్యబాబులాల్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట శ్రీమహంకాళి దేవస్థానం సేవా సమితి ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న సమితి చైర్మన్ జ్ఞానేశ్వర్‌గౌడ్ తదితరులు

అంబర్‌పేట బోనాలకు భారీ ఏర్పాట్లు

రాంనగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట శ్రీమహంకాళి దేవాలయంలో ఆషాఢ మాసం బోనాలను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం సేవా సమితి చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు నిర్వహణ చర్యల కోసం ఈ నెల 29న దేవస్థానం సేవా సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం అంబర్‌పేట శ్రీమహంకాళి దేవస్థానం సేవా సమితి ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సేవా సమితి సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధానకార్యదర్శి బి.మల్లికార్జున్‌గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శి కిషోర్, కార్యదర్శి చెంగలి సుధాకర్, గిరిధర్‌గౌడ్, జె.లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిలిటెంట్ ప్రజా ఉద్యమాలను నిర్మిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న సాధినేని వెంకటేశ్వరరావు

నల్లకుంట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మిలిటెంట్ ప్రజా ఉద్యమాలను నిర్మిద్దామని పలువురు నేతలు పేర్కొన్నారు. గురువారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో 50 సంవత్సరాల నాటి ఎమర్జెన్సీ - నేటి సమకాలీన పరిస్థితి అనే అంశంపై జిల్లాస్థాయిసదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని వెంకటేశ్వరరావుసాధినేని వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకుడు బి.ప్రదీప్ మాట్లాడారు. నేడు బీజేపీ ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం అప్రకటితంగా దేశంలో ఎమర్జెన్సీని విధిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కార్యదర్శి జి.ఝాన్సీ అధ్యక్షత వహించగా నాయకులు అరుణ, శివబాబు, పి.మహేష్, కె.శ్రీనివాస్, మంద నవీన్, తీగల శ్యామ్, భారతి, పద్మ, జయసుధ, ఇంద్రన్న, కావేరి, పద్మ, లీల, పుష్ప, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి: సీపీఐ



అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నేతలు ఇటి నర్సింహ, ఛాయాదేవి తదితరులు

కవాడిగూడ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ కగార్‌తో వందలామంది ఆదీవాసీలు బలవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు ఇటి నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ హైదరాబాద్‌జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దేశ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన నరేంద్రమోదీ నాటకాన్ని ప్రజల ముందు తీసుకొస్తామన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో మోదీ ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నిత్యం ఆదివాసీల హక్కుల కోసం అనేక త్యాగాలు చేసిన మావోయిస్టు పార్టీ నేతలతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందునాయక్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు చంద్రమోహన్‌గౌడ్, నెర్లకంటి శ్రీకాంత్, దర్మేంద్ర. సత్యప్రసాద్, అనిల్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కిషన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో వాహనాల తనిఖీ

చిక్కడపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులు అశోక్‌నగర్ చౌరస్తా వద్ద గురువారం స్కూల్ బస్సులు, వ్యాన్‌లు, ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. ఆటోలలో పరిమితికి మించి స్కూల్ పిల్లలు కలిగిన వాహనాలపై, సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వీరేశం తెలిపారు.

సిల్ట్ వాహన కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీ అసదొద్దీన్ ఒవైసీ

ముషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషిచేస్తున్న సిల్ట్ వాహన కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపీ అసదొద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం తెలంగాణ దళిత సిల్ట్ వాహన కార్మికుల అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీ అసదొద్దీన్ ఒవైసీని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ నుంచి వెలికితీసిన వ్యర్థాలను, మట్టిని తొలగిస్తూ ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానన్నారు. కార్మికులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సిల్ట్‌వాహన కార్మికుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి రాంచందర్, కార్యనిర్వాహక కార్యదర్శి బాషపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈలు నాగేశ్వరరావు, వినోద్‌కుమార్ తెలిపారు. సీఈ కాలనీ, నిజాం కాలేజ్, జాఫర్ అలీ బాగ్ 11కేవీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, అయ్యప్ప ఆలయం, విజయఆస్పత్రి, బొగ్గులకుంట, కామినేని పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

బోనాల నిధులకు దరఖాస్తు చేసుకోవాలి : ఎమ్మెల్యే

చిక్కడపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అమ్మవారి దేవాలయాల నిర్వాహకులు బోనాల నిధుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. గురువారం ఆయన గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తున్న బోనాల పండుగను నియోజకవర్గంలో అద్భుతంగా, ఘనంగా నిర్వహించేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆలయ లెటర్‌హెడ్‌తోపాటు ఆలయం ఫొటో, అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల ఆధార్‌కార్డుల జిరాక్స్, ఆలయం బ్యాంక్ అకౌంట్ వివరాలు, గతేడాది తీసుకున్న చెక్కు జిరాక్స్‌కాపీ దరఖాస్తుకు జతచేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9392222117 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

పరిశుభ్రత పరిరక్షణే ధ్యేయం: కార్పొరేటర్

నల్లకుంట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో పరిశుభ్రత పరిరక్షణే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం డివిజన్‌లోని డీడీ కాలనీలో వారం రోజులుగా డ్రైనేజీ లీకేజీతో పొంగిపొర్లుతున్న సమస్యను స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జలమండలి అధికారుల దృష్టికితీసుకెళ్లి, వాహనం రప్పించి సిబ్బందితో ఎత్తివేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ విష్ణువర్ధన్, ఏఈ మహమ్మద్ మజీద్, ఇర్ఫ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, సూపర్‌వైజర్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు మిరియాల శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు వినతిపత్రం సమర్పిస్తున్న శ్రీధర్‌రావు, రాజేష్ తదితరులు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి

నల్లకుంట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ గురుకుల విద్యార్థులు మరుగుదొడ్లు కడిగితే తప్పేంటని అన్న సెక్రటరీ అలుగు వర్షిణిపై చర్యలు తీసుకోవాలని ది నేషనల్ అంబేడ్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలుకా రాజేష్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ది నేషనల్ అంబేడ్కర్‌సేన, దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సేన ప్రధానకార్యదర్శి గుమ్మల కమల్, ఉపాధ్యక్షుడు గోకుల కల్యాణ్, నాయకులు కాడారం వినయ్‌కుమార్, పుణ్యభాను ప్రకాష్, రాములు, బలవంత్, స్వామి, మధు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వరదముంపు శాశ్వత పరిష్కారానికి రోడ్డు నిర్మాణం

చిక్కడపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అరుంధతీనగర్ బస్తీలో వరద ముంపు శాశ్వత పరిష్కారానికి రోడ్డు నిర్మిస్తున్నట్లు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం బస్తీలో మొదలైన పనులను ఆమె జీహెచ్ఎంసీ ఏఈ అబ్దుల్‌సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వినయ్‌కుమార్, నవీన్‌కుమార్, రత్నసాయిచంద్, ఉమేష్, ఆనంద్‌రావు, బస్తీవాసులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ లా కళాశాలకు న్యాక్ బీ ప్లస్‌ప్లస్ గ్రేడ్

రాంనగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి, దివంగత జి.వెంకటస్వామి (కాకా) స్థాపించిన డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ లా కళాశాలకు న్యాక్ బీ ప్లస్ ప్లస్ గ్రేడ్ లభించిందని విద్యా సంస్థల సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.సరోజవివేక్ తెలిపారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలలోని లా కళాశాలల్లో న్యాక్ బీ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించిన ఏకైక కళాశాల అంబేడ్కర్ లా కళాశాల అని పేర్కొన్నారు. ఈ కళాశాలకు ఇండియా టుడే సర్వేలో టాప్ టెన్‌లో 5 వస్థానం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

రాంనగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యానగర్‌లోని స్వామివివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో లక్ష్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్, కళాశాల కెరీర్ గైడెన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు తెలిపారు. 150 మంది విద్యార్థులకు ముఖాముఖీ నిర్వహించి, 70 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ లావణ్య, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.